https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 | సంచిక -332 | తెలంగాణ | శుక్రవారం | తేదీ: 08.05.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3

## తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు

- మూడు రోజుల పాటు వర్షా లు కురిసే అవకాశం
- ఉపశమనం కలిగించనున్న కర్ణాటక - తెలంగాణ ద్రోణి
- ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షా లకు అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని రైతులకు, ప్రజలకు అధికారుల సూచన

2లో..





## పెళ్లి వేడుకలో తీరని విషాదం

- హల్దీ వాగులో మునిగి ముగ్గురు యువకుల మృతి
- ఈతకు వెళ్లిన నర్సాపూర్ యువకుల దుర్మరణం
- నాచారం ఆలయ సందర్శన ముగించుకుని వాగులోకి దిగిన బాధితులు
- గజఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికితీసిన పోలీసులు

సిద్దిపేట టైమ్స్, వర్గల్, మే 7 :

వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన పెళ్లింట తీవ్ర విషాదాన్ని నింపింది. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన పెళ్లి బృందం బుధవారం ఒక వివాహ వేడుక కోసం సిద్దిపేట జిల్లా తూప్రాన్‌కు వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2లో..

# విజయ్‌కు మరోసారి నిరాశే

- తమిళనాడులో వీడని రాజకీయ ఉత్కంఠ
- గవర్నర్ నుంచి మరోసారి లభించని సానుకూల స్పందన
- మెజార్టీ నిరూపించుకోవాలని స్పష్టం చేసిన లోక్ భవన్
- మద్దతు లేఖలు సమర్పిస్తేనే తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడి
- ప్రభుత్వం ఏర్పాటుకు విజయ్ చేస్తున్న ప్రయత్నాలకు బ్రేక్
- చిన్న పార్టీల మద్దతు కోసం టీవీకే ముమ్మర ప్రయత్నాలు

2లో..

సిద్దిపేట టైమ్స్, చెన్నై, మే 7 :

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న సందిగ్ధత కొనసాగుతోంది. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ అధినేత విజయ్ గురువారం రెండోసారి లోక్ భవన్ వెళ్లారు. అయితే గవర్నర్ నుండి ఆయనకు మరోసారి సానుకూల స్పందన లభించకపోవడంతో విజయ్ బృందానికి నిరాశే ఎదురైంది. బుధవారం నాడే విజయ్ 113 మంది ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు సమర్పించి, తనకు అవకాశం ఇస్తే సభలో మెజార్టీ నిరూపించుకుంటానని హామీ ఇచ్చారు. అయితే కేవలం ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే తక్కువగా ఉన్నందున, అతిపెద్ద పార్టీగా తమకే తొలి అవకాశం ఇవ్వాలని నేడు విజయ్ స్వయంగా కోరినప్పటికీ గవర్నర్ అంగీకరించలేదు.





## వడ్ల కుప్పల వద్ద రైతుల మరణాలు చూస్తున్నా సీఎంకు కనికరం లేదు

- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఫైర్
- యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మార్కెట్‌లో వడ్ల కుప్పల పరిశీలన
- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ
- వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేత డిమాండ్

2లో..

సిద్దిపేట టైమ్స్, యాదాద్రి భువనగిరి, మే 7 :

వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఇలాంటి దుస్థితిని ఎప్పుడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొను గోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని హరీశ్ రావు విమర్శించారు.



## మహిళా సంఘాలకు భారీ ఊరట

- వడ్డీ లేని రుణ పరిమితి రూ.10 లక్షలకు పెంపు
- మహిళా సంఘాల వడ్డీ లేని రుణాల పరిమితి రెట్టింపు
- ఈ ఏడాది రూ.25,228 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం
- మహిళా సాధికారత కోసం రూ.2,500 కోట్లు కేటాయింపు

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. మహిళా సంఘాలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ పది లక్షల రూపాయల రుణానికి సంబంధించిన పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. 2లో..

# కరీంనగర్‌లో రాజకీయ సెగలు

- గంగుల క్యాంప్ ఆఫీసుపై బీజేపీ శ్రేణుల దాడి
- బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఆగ్రహంతో ఎమ్మెల్యే కారు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన బీజేపీ కార్యకర్తలు
- ఉద్రిక్తతల నేపథ్యంలో రంగంలోకి పోలీసులు.. భారీగా లాఠీచార్జ్
- కరీంనగర్ పట్టణంలో అదనపు బలగాల మోహరింపు




సిద్దిపేట టైమ్స్, కరీంనగర్, మే 7 :

కరీంనగర్ రాజకీయం ఒక్కసారిగా సెగలు పుట్టిస్తోంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసు వేదికగా చోటుచేసుకున్న ఈ పరిణామాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో నగరం ఒక్కసారిగా అట్టుడికిపోయింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో వ్యక్తిగత విమర్శలకు దిగారు. బండి సంజయ్‌కు డ్రగ్స్ అలవాటు ఉందని, తంబాకులో మత్తు పదార్థాలు కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించిన ఆయన, డ్రగ్స్ టెస్టుకు తాము సిద్ధమని, బండి సంజయ్ కూడా రావాలని సవాల్ విసిరారు. గతంలో ఎన్నికల ఖర్చు కోసం భార్య పుస్తెలు అమ్మినట్లు చెప్పిన సంజయ్, ఇప్పుడు వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. కౌశిక్ రెడ్డి లోపల ప్రెస్ మీట్ నిర్వహిస్తుండగానే, ఆగ్రహంతో ఊగిపోయిన బీజేపీ శ్రేణులు బయట ఉన్న ఆయన కారుపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. 2లో..

## మా సహనాన్ని పిరికితనంగా భావించవద్దు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక
- బీఆర్ఎస్ నాయకులు అహంకారంతో ప్రవర్తిస్తున్నారని విమర్శ
- దాడుల సంస్కృతిని ప్రారంభించిందే ఆ పార్టీ అని ఆరోపణ
- పదేళ్ల అరాచకాలను ప్రజలు మర్చిపోలేదని ఆగ్రహం

2లో..

సిద్దిపేట టైమ్స్, కరీంనగర్, మే 7 :


కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని, తమ కార్యకర్తలకు ఉండే సహనాన్ని పిరికితనంగా భావించవద్దని ఆయన హెచ్చరించారు.



# పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రద్దు

- శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న తరుణం
- మే 7తో గడువు ముగియడంతో గవర్నర్ ఆర్.ఎన్. రవి నిర్ణయం
- రాజీనామాకు నిరాకరించిన మమతా బెనర్జీ
- నేడు బీజేపీ శాసనసభాపక్ష నేత ఎన్నిక

2లో..





సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని గవర్నర్ ఆర్.ఎన్. రవి రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7వ తేదీతో పూర్తి కావడంతో రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన ఈ చర్యలు చేపట్టారు. ఈ మేరకు అసెంబ్లీ రద్దుకు సంబంధించిన అధికారిక ప్రకటనను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ విడుదల చేసింది. తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించాయి. మరోవైపు, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించారు.

## ఇది ప్రజాస్వామ్యంపై దాడి

- కరీంనగర్ దాడి ఘటనపై కేటీఆర్, హరీశ్ రావు ఆగ్రహం
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసి ధైర్యం చెప్పిన కేటీఆర్
- శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్న బీఆర్ఎస్ అగ్రనేతలు
- దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

2లో..





# పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రద్దు

**-శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న తరుణం**
**-మే 7తో గడువు ముగియడంతో గవర్నర్ ఆర్.ఎన్. రవి నిర్ణయం**
**-రాజీనామాకు నిరాకరించిన మమతా బెనర్జీ**
**-నేడు బీజేపీ శాసనసభాపక్ష నేత ఎన్నిక**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని గవర్నర్ ఆర్.ఎన్.రవి రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7వ తేదీతో పూర్తి కావడంతో రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన ఈ చర్యలు చేపట్టారు. ఈ మేరకు అసెంబ్లీ రద్దుకు సంబంధించిన అధికారిక ప్రకటనను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ విడుదల చేసింది. తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించాయి. మరోవైపు, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించారు. ఫలితాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, ప్రస్తుత పరిణామాల మధ్య పదవిలో కొనసాగేందుకే మొగ్గు చూపారు. అయితే అసెంబ్లీ రద్దు కావడంతో ప్రస్తుత పాలక వర్గం అధికారికంగా ముగిసినట్లయింది. శనివారం బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు అధికార వర్గాలు స్పష్టం చేశాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా రాష్ట్రంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నాడు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు తమ శాసనసభా పక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నిక ముగిసిన వెంటనే కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానం పలకనున్నారు. బెంగాల్ రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు

**-మూడు రోజుల పాటు వర్షా లు కురిసే అవకాశం**
**-ఉపశమనం కలిగించనున్న కర్ణాటక - తెలంగాణ ద్రోణి**
**-ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షా లకు అవకాశం**
**-అప్రమత్తంగా ఉండాలని రైతులకు, ప్రజలకు అధికారుల సూచన**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :**

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడటంతో పాటు వేడి నుంచి ఉపశమనం లభించనుంది. తెలంగాణలోని జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందున, ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని పేర్కొంది. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

# పెళ్లి వేడుకలో తీరని విషాదం

**- హల్దీ వాగులో మునిగి ముగ్గురు యువకుల మృతి**
**-ఈతకు వెళ్లిన నర్సాపూర్ యువకుల దుర్మరణం**
**-నాచారం ఆలయ సందర్శన ముగించుకుని వాగులోకి దిగిన బాధితులు**
**-గజఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికితీసిన పోలీసులు**

**సిద్దిపేట టైమ్స్, వర్గల్, మే 7 :**

వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన పెళ్లింట తీవ్ర విషాదాన్ని నింపింది. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన పెళ్లి బృందం బుధవారం ఒక వివాహ వేడుక కోసం సిద్దిపేట జిల్లా తూప్రాన్‌కు వెళ్లారు. వేడుక ముగిసిన తర్వాత వారిలో కొంతమంది యువకులు సరదాగా గడిపేందుకు సమీపంలోని వర్గల్ మండలం నాచారం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం, సేదతీరేందుకు పక్కనే ఉన్న హల్దీ వాగులోకి దిగారు. సరదాగా ఈత కొట్టే క్రమంలో వాగు లోతును అంచనా వేయలేక ముగ్గురు యువకులు నీటిలో మునిగి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వారిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం నాడు ముగ్గురి మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. మృతులను ప్రశాంత్, వికాస్, ఆనంద్ రెడ్డిలుగా పోలీసులు గుర్తించారు. సంతోషంగా గడపాల్సిన పెళ్లి వేడుకలో ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఆయా కుటుంబాలను కుదిపేసింది. శుభకార్యానికి వెళ్లిన కుమారులు శవాలై తిరిగి రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. బంధుమిత్రుల రాకతో కోలాహలంగా ఉండాల్సిన ఆ ఇళ్లు ఇప్పుడు రోదనలతో నిండిపోయాయి. నీటి వనరుల వద్దకు వెళ్లేటప్పుడు అజాగ్రత్తగా ఉండొద్దని, లోతు తెలియకుండా వాగులు, చెరువుల్లోకి దిగవద్దని పోలీసులు ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు.

# మా సహనాన్ని పిరికితనంగా భావించవద్దు

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక**
**-బీఆర్ఎస్ నాయకులు అహంకారంతో ప్రవర్తిస్తున్నారని విమర్శ**
**-దాడుల సంస్కృతిని ప్రారంభించిందే ఆ పార్టీ అని ఆరోపణ**
**-పదేళ్ల అరాచకాలను ప్రజలు మర్చిపోలేదని ఆగ్రహం**

**సిద్దిపేట టైమ్స్, కరీంనగర్, మే 7 :**

కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని, తమ కార్యకర్తలకు ఉండే సహనాన్ని పిరికితనంగా భావించవద్దని ఆయన హెచ్చరించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, దాడులు చేయడం లేదా దౌర్జన్యాలకు దిగడం తమ సంస్కృతి కాదని, కానీ బీఆర్ఎస్ నేతలు తమ సహనాన్ని పరీక్షించవద్దని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు చెబుతున్న నీతి వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వొస్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. గత పదేళ్ల కాలంలో ఆ పార్టీ చేసిన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన రజాకార్ల రాజ్యాన్ని తలపించిందని, రాష్ట్రంలో దాడుల సంస్కృతిని ఆ పార్టీయే ఆరంభించిందని ఆయన విమర్శించారు. గతంలో తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకుని, ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో తాను చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని బండి సంజయ్ గుర్తు చేశారు. నాడు పదుల సంఖ్యలో తమ కార్లను ధ్వంసం చేయడమే కాకుండా, మహిళా కార్యకర్తలపై కూడా దాడులకు తెగబడ్డారని ధ్వజమెత్తారు. అప్పట్లో అరాచకాలు సృష్టించిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఇది ప్రజాస్వామ్యంపై దాడి

**-కరీంనగర్ దాడి ఘటనపై కేటీఆర్, హరీశ్ రావు ఆగ్రహం**
**-కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసి ధైర్యం చెప్పిన కేటీఆర్**
**-శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్న బీఆర్ఎస్ అగ్రనేతలు**
**-దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :**

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేయడాన్ని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. పట్టణంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న ఆయన.. కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం వల్లే ఇటువంటి అరాచకాలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత హోం శాఖపై ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని ఆయన హెచ్చరించారు.

# విజయ్‌కు మరోసారి నిరాశే

**-తమిళనాడులో వీడని రాజకీయ ఉత్కంఠ**
**-గవర్నర్ నుంచి మరోసారి లభించని సానుకూల స్పందన**
**-మెజార్టీ నిరూపించుకోవాలని స్పష్టం చేసిన లోక్ భవన్**
**-మద్దతు లేఖలు సమర్పిస్తేనే తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడి**
**-ప్రభుత్వం ఏర్పాటుకు విజయ్ చేస్తున్న ప్రయత్నాలకు బ్రేక్**
**చిన్న పార్టీల మద్దతు కోసం టీవీకే ముమ్మర ప్రయత్నాలు**

**సిద్దిపేట టైమ్స్, చెన్నై, మే 7 :**



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న సందిగ్ధత కొనసాగుతోంది. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ అధినేత విజయ్ గురువారం రెండోసారి లోక్ భవన్ వెళ్లారు. అయితే గవర్నర్ నుండి ఆయనకు మరోసారి సానుకూల స్పందన లభించకపోవడంతో విజయ్ బృందానికి నిరాశే ఎదురైంది. బుధవారం నాడే విజయ్ 113 మంది ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు సమర్పించి, తనకు అవకాశం ఇస్తే సభలో మెజార్టీ నిరూపించుకుంటానని హామీ ఇచ్చారు. అయితే కేవలం ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే తక్కువగా ఉన్నందున, అతిపెద్ద పార్టీగా తమకే తొలి అవకాశం ఇవ్వాలని నేడు విజయ్ స్వయంగా కోరినప్పటికీ గవర్నర్ అంగీకరించలేదు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో టీవీకే చేస్తున్న ప్రయత్నాలపై గవర్నర్ ఇంకా సంతృప్తి చెందలేదు. లోక్ భవన్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఉండాల్సిన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కచ్చితంగా నిరూపించుకోవాలని గవర్నర్ స్పష్టం చేశారు. చిన్న పార్టీలు తనకు మద్దతు ఇస్తాయనే ఊహతోనే విజయ్ ఈ వాదన వినిపిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. కేవలం అంచనాలపై ఆధారపడి కాకుండా, సభలో మెజార్టీని ఎలా నిరూపిస్తారో వివరించాలని, మద్దతు ఇస్తున్నట్లు చెబుతున్న పార్టీల నుంచి అధికారిక లేఖలు సమర్పించాలని విజయ్‌ను కోరారు. గవర్నర్ నిర్ణయంపై టీవీకే నేతలు స్పందిస్తూ, గతంలో అనేక రాష్ట్రాల్లో మెజారిటీ లేకపోయినా అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన సందర్భాలను గుర్తుచేశారు. తమ అభ్యర్థనను పునఃపరిశీలించాలని వారు గవర్నర్‌ను కోరారు. అసెంబ్లీ వేదికగా తమకు అవసరమైన సంఖ్యాబలాన్ని నిరూపించుకోగలమనే పూర్తి విశ్వాసంతో ఉన్నామని, రాజ్యాంగబద్ధంగా తమకు అవకాశం కల్పించాలని టీవీకే బృందం విన్నవించింది. గవర్నర్ పట్టుబట్టడంతో విజయ్ ప్రమాణ స్వీకారం మరోసారి వాయిదా పడింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్వతంత్రులు మరియు చిన్న పార్టీల మద్దతు కూడగట్టడం టీవీకేకు అనివార్యమైంది. ఈ నేపథ్యంలో విజయ్ తనకు మద్దతిచ్చే ఇతర రాజకీయ పక్షాలతో చర్చలను ముమ్మరం చేశారు. మద్దతు లేఖలను సేకరించి గవర్నర్‌ను మరోసారి కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

# వడ్ల కుప్పల వద్ద రైతుల మరణాలు చూస్తున్నా సీఎంకు కనికరం లేదు

**- బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు**
**-ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఫైర్**
**-యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మార్కెట్‌లో వడ్ల కుప్పల పరిశీలన**
**-తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ**
**-వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేత డిమాండ్**

**సిద్దిపేట టైమ్స్, యాదాద్రి భువనగిరి, మే 7 :**



వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఇలాంటి దుస్థితిని ఎప్పుడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. నెల రోజులుగా రైతులు వడ్లతో కల్లాల్లోనే వేచి చూస్తున్నా కొనుగోళ్లు జరగడం లేదని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్న మాటలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. తాను మంత్రుల్లా ఏసీ గదుల్లో కూర్చుని మాట్లాడటం లేదని, నేరుగా రైతుల మధ్య నిలబడి వారి గోడు వింటున్నానని హరీశ్ రావు అన్నారు. కల్లాలలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. తేమ పరీక్షకు పది రోజులు, గోనె సంచుల కోసం వారం, తూకం వేయడానికి మరో వారం పడుతోందని.. ఇంతా చేసి మిల్లులకు వెళ్తే అక్కడ లారీకి నాలుగైదు బస్తాల కటింగ్ పెడుతున్నారని దుయ్యబట్టారు. అకాల వర్షాల భయం మధ్య రైతులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. చౌటుప్పల్ మార్కెట్‌లో వర్షం పడితే వడ్ల కుప్పలన్నీ నీట మునిగే ప్రమాదం ఉందని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. తరుగు తీస్తే తోలు తీస్తామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారని.. మరి ఇప్పుడు బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు, యూరియా సరఫరా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు వంటి ప్రతి విషయంలోనూ ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, రైతులు నష్టపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపబోమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# మహిళా సంఘాలకు భారీ ఊరట

**- వడ్డీ లేని రుణ పరిమితి రూ.10 లక్షలకు పెంపు**
**- మహిళా సంఘాల వడ్డీ లేని రుణాల పరిమితి రెట్టింపు.**
**- ఈ ఏడాది రూ.25,228 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం.**
**-మహిళా సాధికారత కోసం రూ.2,500 కోట్లు కేటాయింపు.**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7 :**



రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. మహిళా సంఘాలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ పది లక్షల రూపాయల రుణానికి సంబంధించిన పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాల వార్షిక రుణ ప్రణాళికా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం సహాయక బృందాలకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు. మహిళా సంఘాల రుణాల వడ్డీ చెల్లింపుల కోసం ప్రభుత్వం సుమారు రూ.2,500 కోట్లు ఖర్చు చేయనుందని తెలిపారు. 'మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఈ సందర్భంగా సీతక్క వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలు పేదరికం నుంచి బయటపడి ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. బ్యాంకర్లు కూడా మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో సహకరించాలని, తద్వారా గ్రామీణ మరియు పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆమె ఆకాంక్షించారు.

# కరీంనగర్‌లో రాజకీయ సెగలు

**- గంగుల క్యాంప్ ఆఫీసుపై బీజేపీ శ్రేణుల దాడి**
**-బండి సంజయ్‌పై కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
**-ఆగ్రహంతో ఎమ్మెల్యే కారు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన బీజేపీ కార్యకర్తలు**
**-ఉద్రిక్తతల నేపథ్యంలో రంగంలోకి పోలీసులు.. భారీగా లాఠీచార్జ్**
**-కరీంనగర్ పట్టణంలో అదనపు బలగాల మోహరింపు**

**సిద్దిపేట టైమ్స్, కరీంనగర్, మే 7 :**





కరీంనగర్ రాజకీయం ఒక్కసారిగా సెగలు పుట్టిస్తోంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసు వేదికగా చోటుచేసుకున్న ఈ పరిణామాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో నగరం ఒక్కసారిగా అట్టుడికిపోయింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో వ్యక్తిగత విమర్శలకు దిగారు. బండి సంజయ్‌కు డ్రగ్స్ అలవాటు ఉందని, తంబాకులో మత్తు పదార్థాలు కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించిన ఆయన, డ్రగ్స్ టెస్టుకు తాము సిద్ధమని, బండి సంజయ్ కూడా రావాలని సవాల్ విసిరారు. గతంలో ఎన్నికల ఖర్చు కోసం భార్య పుస్తెలు అమ్మినట్లు చెప్పిన సంజయ్, ఇప్పుడు వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు. కౌశిక్ రెడ్డి లోపల ప్రెస్ మీట్ నిర్వహిస్తుండగానే, ఆగ్రహంతో ఊగిపోయిన బీజేపీ శ్రేణులు బయట ఉన్న ఆయన కారుపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా, క్యాంప్ ఆఫీసులోకి చొచ్చుకెళ్లి అక్కడి ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేశారు. బండి సంజయ్‌కు కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. క్యాంప్ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ శ్రేణులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు బీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు శతవిధాల ప్రయత్నించినప్పటికీ, ఇరు వర్గాల మధ్య తోపులాటలు జరగడంతో అక్కడ యుద్ధ వాతావరణం కనిపించింది. ప్రస్తుతం కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో పోలీసులు అదనపు బలగాలను మోహరించి నిఘాను పెంచారు. గంగుల కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించి ఎవరినీ లోపలికి అనుమతించడం లేదు. రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న ఈ ఘర్షణ వాతావరణంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక


# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**- బ్యాంకు అధికారులతో ఎంపిక ప్రక్రియ నిర్వహణ**

**దౌల్తాబాద్,మే 7 (సిద్దిపేట టైమ్స్):**



ఎస్సీ కార్పొరేషన్ 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు హాజరై తమ దరఖాస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించారు. బ్యాంకు అధికారులు లబ్ధిదారుల అర్హతలు, ప్రతిపాదించిన యూనిట్ల సాధ్యత, ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తూ ఇంటర్వ్యూలు నిర్వహించారు. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అఫ్జలోద్దిన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, ఎంపికైన వారికి బ్యాంకుల ద్వారా త్వరలోనే రుణాలు మంజూరు అవుతాయని పేర్కొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే సంజీవని శక్తి ... కత్తి కార్తీక గౌడ్





**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, మే 07**



బీడీలు చుట్టే మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే 'టీం కార్తీక పౌండేషన్' ద్వారా 'సంజీవని శక్తి కిట్ల'ను అందించడం జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి లో ఓ బీడీ కార్ఖాన ను ఆమె సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తడకపల్లి రజిత దశరథ్ కుమార్ తో కలిసి మహిళలకు "సంజీవని శక్తి కిట్ల" ను పంపిణీ చేశారు. గ్రామంలోని 8 వ వార్డు సభ్యులు పంచం లావణ్య రమేష్ దంపతులకు చెందిన నూతన గృహ గడప స్థాపన కార్యక్రమానికి హాజరైనారు.ఆ తర్వాత ఇదే గ్రామానికి చెందిన గొల్ల భూమవ్వ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవి, వార్డ్ మెంబర్లు పంచం లావణ్య రమేష్, కరుణాకర్, సతీష్ గౌడ్, సుధాకర్, మాజీ గ్రామాధ్యక్షులు బాలరాజు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు నందమ్ గౌడ్, మహేందర్ గౌడ్, పర్శరామ్, దుబ్బరాజా గౌడ్, సాయగౌడ్, దుబ్బవరం, లాబు రమేష్,పొట్ల గోములు తదితరులున్నారు.

# బిడ్డల ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పనిసరి...





**సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షులు పర్స దేవరాజ్ ముదిరాజ్**

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, మే 07**

బిడ్డల ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పనిసరిగా ఇవ్వాలని సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షులు పర్స దేవరాజ్ ముదిరాజ్ అన్నారు. ఎండల తీవ్రత వల్ల గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే నెలవారీ సరుకుల్ని "టేక్ హోమ్ రేషన్" పేరిట ఒకేసారి అందించడం అభినందనీయమన్నారు. గురువారం దుబ్బాక మండలం అచ్చుమాయి పల్లి, హసన్ మీరాపూర్, అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి లోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ సరుకులు ఆయా గ్రామాల సర్పంచులు పర్స దేవరాజ్ ముదిరాజ్, వీరబత్తిని నగేష్, తడకపల్లి రజిత దశరథ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప, ఉప సర్పంచ్లు బాల్తె బాలచంద్రం, మైసయ్య, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు పద్మ, డీ. మంజుల, బండారి లక్ష్మి, ఆశాలు పల్లవి, రేణుక, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పాల్గొన్నారు.



# పరేడ్ గ్రౌండ్లో బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**


హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో ఈనెల 10వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బూరుగు సురేష్ గౌడ్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలో పట్టణ కార్యదర్శి పంగ సిద్ధులు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదవ తేదీన జరిగే బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కానున్నట్లు తెలిపారు. పట్టణ కేంద్రం నుండి అన్ని వార్డుల లోని ప్రజలు భారీగా హైదరాబాదుకు తరలాలని అన్నారు. దేశాన్ని ప్రపంచ దేశాల కంటే అగ్రశ్రేణిలో నిలబెట్టిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈమధ్య జరిగిన పశ్చిమబెంగాల్,అస్సాం, పుదుచ్చేరి ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించిందని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలతో పాటు ఇతర దేశాలు ఆకర్షితులవుతున్నాయని అన్నారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడ బిజెపి గెలుస్తూ వస్తుందని రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు పోతుగంటి రామదాసు, గుర్జకుంట సర్పంచ్ కాశెట్టి పాండు, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కాటం సురేందర్, ఉట్లపల్లి సురేష్, ఎండి షాదుల్లా, బింగి శ్రీనివాస్, ఇప్పకాయల సత్యనారాయణ, బుధారి రవి, ఎండబట్ల కృష్ణ, వేములవాడ హరికృష్ణ, బూరగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బండనెర్రలో పుట్టిన పాపం.. నీటి కోసం నిత్య పోరాటం..

**-శ్రీశైలం డ్యాం సమీపంలో ఘాట్ రోడ్డు పక్కన కనువిందు చేస్తున్న చెట్టు**

**సిద్దిపేట టైమ్స్, మే 7, దేవరకద్ర**



బండ నెర్రలో పుట్టిన పాపానికి ఓ చెట్టు నీటి కోసం నిత్య పోరాటం చేస్తుంది. శ్రీశైలం డ్యాం సమీపంలో ఘాట్ రోడ్డు పక్కన గుట్టపై ఓ చెట్టు బండరాయి నెర్రలోని మట్టి రేణువుల్లో ప్రాణం పోసుకుంది.ఆ మొక్క కాస్త పెరిగి ఇంతింతై.. వడుడింతై.. అన్న చందంగా చెట్టుగా మారింది. దూరం నుండి చూస్తే బండరాయిపై చెట్టు ప్రాణం పోసుకున్నదా..! అన్న భ్రమ చూపరులకు కలుగుతుంది. ఈ చెట్టును చూసి శ్రీశైలం దేవస్థానానికి వచ్చే పర్యాటకులు, భక్తులు కాస్త ఆలోచిస్తున్నారు. ఆ చెట్టును సిద్ది పేట టైమ్స్ తన కెమెరాలో బంధించింది




**సిద్దిపేట టైమ్స్, మే 7, దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం రైతులు 378 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ వరి ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ.2381 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ. 2070 ధర పలికింది. అలాగే హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 1779 ధర పలికింది. అతి తక్కువగా రూ. 1619 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.



# గంప వారి సౌజన్యంతో అంబలి వితరణ

**దౌల్తాబాద్, మే 7 (సిద్దిపేట టైమ్స్):**

వేసవి తీవ్రత అధికంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లదనాన్ని అందించేందుకు దౌల్తాబాద్‌లో అంబలి వితరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గత మాసంలో శ్రీ బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే.అందులో భాగంగా గురువారం గంప కుటుంబ సభ్యుల సౌజన్యంతో అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గంప మల్లేశం గుప్తా జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గంప మమత రవిగుప్త, హరిత వెంకటేష్, సంతోష్, సతీష్ తదితరులు తమ తండ్రి స్మారకార్థంగా ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పలువురు ప్రజలు కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు.



# హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

హమాలీ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇచ్చి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆకునూరు గ్రామంలో కోఆపరేటివ్ సొసైటీ నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి హమాలీ కార్మికులు కష్టతరమైన పని చేస్తూ ప్రభుత్వానికి సహకరిస్తున్నారని అయినా వారిని గుర్తించడం లేదని అన్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం ఉచిత వైద్య సౌకర్యాలు వారి పిల్లలకు విద్య కల్పిస్తూ ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి నరేష్, జక్కు కనకయ్య, చిగుళ్ల నరసయ్య, కడారి మల్లయ్య, భూమయ్య, ఆల్ద మల్లయ్య, మండేపల్లి కిషన్, తాటికొండ సంపత్, బైకన బీరయ్య, అయ్యాలం, కోమినేని రవి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని పలు శుభకార్యాలకు గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశానికి హాజరైన ప్రశాంత్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం శ్రీధర్ నూతన గృహప్రవేశానికి దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మణిదీప్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో కూడా ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, కేపిఆర్ యూత్ అధ్యక్షుడు పి.రాజు. దొడ్ల శీను, రాచాల రాజు, తిమ్మన్న, విద్యాసాగర్, పడమటి వీరేష్, ప్రభు సాగర్, అరుణ్, అనిల్, యుగేందర్, నవీన్, చంటి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## **నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (NLM) అమలుపై రౌండ్ టేబుల్ సమావేశం

- **జికేఎస్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్****

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 7**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (NLM) పథకం అమలు మరియు గొర్రెల కాపరుల సంక్షేమమే ధ్యేయంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం (GKSS) మెదక్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెల కాపరుల అభివృద్ధికి తోడ్పడే ఈ పథకంపై సమగ్రంగా చర్చించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 8న శుక్రవారం నాడు ఉదయం 10:00 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరై ప్రసంగించనున్నారు. ప్రధానంగా NLM పథకం అమలు తీరు, గొర్రెల కాపరుల సంక్షేమం మరియు అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలతో పాటు వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కార మార్గాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించనున్నారు. గొర్రెల 8 కాపరుల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న ఈ మేధోమథన కార్యక్రమానికి ప్రతినిధులు, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వుడెమ్ దేవరాజ్ యాదవ్ కోరారు.




## ఆధునిక యంత్రాలపై రైతులకు అవగాహన

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 7**

నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వివరించడం జరిగింది .అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ పథకాలను రైతులు ఉపయోగించుకోవడం ద్వారా ఒనగురే లబ్ధిని రైతులకు వివరించడం జరిగింది .అదేవిధంగా వ్యవసాయంలో సాంకేతిక మరియు ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాడకం, వాటి సబ్సిడీ వివరాలు, డ్రోన్స్ ఉపయోగం వలన రైతులకు సమకూరే లాభాలు ఈ సమావేశంలో వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఏఈ గారు, ఐఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ చంద్రబాబు రైతులు రాజ్యం, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయం

- **జర్నలిస్టుల కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం**
- **రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**
- **మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**



మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయంగా ధ్యేయంగా ముందుకు పోతున్నామని జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు37.01 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.మెదక్ పట్టణాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.గాముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

**- రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

పట్టణ ప్రాంత అవసరాలను గుర్తించి వారి కి మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. మెదక్ పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్ శంకుస్థాపన చేశారు. TUFIDC, SBM పథకాల కింద, మెదక్ పట్టణంలో 37.01 కోట్ల రూపాయల వ్యయంతో మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు స్లాబ్‌ల నిర్మాణంకు పనులను శంఖుస్థాపన చేశారు.వార్డు నెం. 1ఔరంగాబాద్ ప్రాంతం BC కమ్యూనిటీ హాల్ సమీపంలో CC డ్రెయిన్‌లు, స్లాబ్‌లు మరియు రోడ్ల నిర్మాణంకు ₹36 లక్షలు, వార్డు నెం. 2అవుసులపల్లిమాధురి దేవయ్య ఇంటి సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణం ₹32 లక్షలు, వార్డు నెం. 3లో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం ₹30 లక్షలు, వార్డ్ నెం. 5మిలిటరీ కాలనీ, జంబికుంట, ఇందిరాపురి కాలనీలు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో అభివృద్ధి పనులు ₹76 లక్షలు, వార్డు నెం 19 చర్చి ప్రాంతం 100 మంది సభ్యుల కోసం G+3 వసతి గృహ నిర్మాణంకు రూ.14.77 లక్షలు, వార్డు నెం. 6 అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.39.50 లక్షలు, వార్డు నెం. 7 ఖుత్‌బిష్లాం మసీదు రోడ్డుకు సమీపంలో, వాటర్ ప్లాంట్ దగ్గర సీసీ రోడ్ల నిర్మాణం రూ.₹35 లక్షలు, వార్డు నెం. 28 కమ్యూనికాంత ఫోర్ట్ రోడ్డులో సిసి డ్రైనేజీలు మరియు రోడ్ల నిర్మాణం ₹30 లక్షలు, వార్డు నెం. 14 నవాపేట ప్రాంతంలో అభివృద్ధి పనులు ₹30 లక్షలు, వార్డు నెం. 12 2BHK ఫ్రెస్ కాలనీ ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద CC డ్రెయిన్లు, స్లాబులు మరియు రోడ్ల నిర్మాణం ₹160 లక్షలు, వార్డు నెం. 13 ₹15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం రూ.37.01 కోట్ల రూపాయల విలువైన మొత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అరె నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వస్తువులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరు లు పాల్గొన్నారు.





## వ్యాపార అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్

- **మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి...**
- **రామాయంపేటలో మెప్మా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్లకు అవగాహన, శిక్షణ కార్యక్రమం....**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 7**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెప్మా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) లకు "ఉద్యమ్ రిజిస్ట్రేషన్" పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి పథకాలపై వివరంగా చర్చించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘ సభ్యులు, చిన్న వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని మెప్మా మెదక్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మంత్ రెడ్డి సూచించారు.అతను మాట్లాడుతూ ప్రతి రిసోర్స్ పర్సన్ తమ పరిధిలోని మెప్మా సంఘ సభ్యులు నిర్వహిస్తున్న వ్యాపారాలను గుర్తించి తప్పనిసరిగా "ఉద్యమ్ రిజిస్ట్రేషన్" చేయించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు మరియు ఇతర వ్యాపార అవకాశాలు సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. ఈ అవగాహన – శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సంపత్ గౌడ్, మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి, టీఎంసీ సునిత, టీఎల్ఎఫ్ ఓబీలు, రిసోర్స్ పర్సన్లు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ వద్ద సిపిఐ రాస్తారోకో

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

వడ్ల కొనుగోలులో ఆలస్యాన్ని నిరసిస్తూ గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ లక్షల్లో పెట్టుబడులు పెట్టి కష్టాన్ని నమ్ముకొని వడ్లు, మక్కలు పండిస్తే వాటి అమ్మకం విషయంలో 20 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు విషయములో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గన్ని సంచులు, తాలుపట్టే మిషన్లు అందుబాటులో లేకపోయినా అధికారులు స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటకు వెయ్యి రూపాయలు చెల్లించి ప్రైవేట్ తాలు మిషన్లను రైతులు ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. మార్కెట్లో జల్లి మిషన్లు త్రాగునీరు విద్యుత్ దీపాల లాంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అవుతున్నారని



అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోళ్ళను వేగవంతం చేయాలని లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమం జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని సీఐ బానోతు రమేష్, తహసిల్దార్ దిలీప్ నాయక్ లు అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, సుంకోజు రజిత, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, బింగి పోశయ్య, కర్రె పరమేష్ రైతులు పాల్గొన్నారు.





# వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**

వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు.గురువారం కొల్చారం మండలం పోతన శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వరము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్,అధికారులు పాల్గొన్నారు.






# సాహో స్టాలిన్

మన మదిలో ఇప్పటికీ కదలాడుతూనే ఉంటుంది. ఫలితాల ప్రకటనకు కాస్త ముందే ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా చేశారు.ఆ లేఖను గవర్నరుకు పంపించారు. తదుపరి ఘడియల్లోనే అధికారిక నివాసం ప్రగతి భవన్ నుంచి మళ్లీ అటువైపు చూడకుండా నిష్క్రమించారు. భద్రతా, కాన్వాయ్ లేకుండానే తమ కుటుంబ కారులో పొలంలోని తన నివాసానికి వెళ్ళిపోయారు.

అంతేనా! తనను సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఎంత కవ్వించినా రెండూ రెండున్నరేళ్ళపాటు కేసీఆర్ పల్లెత్తు మాటనలేదు. ప్రజలిచ్చిన తీర్పు ప్రకారం అయిదేళ్లు సరిగా పాలన చేయాలని ఆకాంక్షించారు. వరుసగా తన రెండు పర్యాయాల పాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేరును మార్చకుండా కొనసాగించారు.అంతటి ఫెయిర్ గా ప్రధాన ప్రతిపక్ష నేత తెలంగాణ పాలిటిక్స్ ను ఆరోగ్యకరంగా ఉంచారు. ఇప్పుడు తమిళనాట చూస్తే అటువంటి పాత్రలోనే నవీన, సమకాలీన రాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు స్టాలిన్. తమిళనాడులో విజయ్ సృష్టించిన రికార్డు విశేషాలనే మనం చెప్పుకొంటున్నాం, చర్చిస్తున్నాం. నిజానికి స్టాలిన్ గురించి కూడా అంతకంటే గొప్పగానే మాట్లాడుకోవాలి. తాను 2021లో ముఖ్యమంత్రి అయిా అవడంతోనే చాలా హుందాగా, బాధ్యతాయుతంగా, నిర్మలమైన విధానాలు అవలంబించారు స్టాలిన్. తమిళనాడులో అమ్మగా పేరొందిన జయలలిత పేరిట ఉన్న అమ్మ క్యాంటీన్లను అలానే ప్రజలకు అందుబాటులో ఉంచారు. పేరు, ఫొటోలు మార్చలేదు. జయలలిత ఫొటోలు గలసంక్షేమ పథకాల సామగ్రిని కూడా యథావిధిగా పంపిణీ చేయించారు.





రాజకీయ ప్రచార యావ కోసం ప్రజా ధనాన్ని ఎక్కడా వృథా కానివ్వలేదు. జయలలిత ఫొటోలపై ఈర్ష్య అసూయ ద్వేషాలు తనలో పొడసూపనీయలేదు. ఆ విధంగానే కాదు, తమిళనాట 40 ఏళ్ళు సాధారణమైన కక్ష, ద్వేష పూరిత రాజకీయాల జోలికి పోలేదు. ప్రతీకార చర్యలకు తన హయాంలో తావు లేకుండా వాటిని గతం చేశారు. తద్వారా తమిళనాట రాజకీయాలను నిమ్మలం చేసేశారు. తెలంగాణలో కేసీఆర్ మాదిరిగానే తన పరిపాలనలో సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నీటి ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లు వంటి సౌలభ్యాలను దరిచేర్చారు. కొన్ని అంశాల్లో విభేదిస్తూ తన కచ్చితత్వంతో విమర్శలు ఎదుర్కొన్నారే కానీ, తమిళనాట పాలన, రాజకీయాలను భ్రష్టు పట్టించలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయి, తన పార్టీ డీఎంకే (ద్రవిడ మున్నేట్ర కజగం)ప్రధాన ప్రతిపక్షం స్థితిలోకి చేరింది. ఇక్కడ మరీ విషాదం, బాధాకరం ఏమంటే..అసెంబ్లీకి పోటీలో తాను స్వయంగా ఓటమి పాలవడం. అయినప్పటికీ తాను పోటీ చేసి, పరాజయం పాలైన నియోజకవర్గానికి మరుసటి రోజే వెళ్ళారు.ప్రజలను కలిశారు. ఓటేసిన పౌరులకు కృతజ్ఞతలు చెప్పారు. ఓడిపోయినప్పటికీ తమ వద్దకు స్టాలిన్ రావడంతో కార్యకర్తలు, ప్రజలు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆయన నాయకత్వానికి ఎదురైన చేదు అనుభవానికి చాలా దుఃఖించారు. పేరుకు తగ్గట్టుగానే ఉక్కు మనిషి అయినా స్టాలిన్ కూడా ఆ క్షణాల్లో భావోద్వేగానికి లోనైన సున్నిత మనస్కులు. ప్రస్తుతం తాను ఎమ్మెల్యే కూడా కాదు. తన పార్టీ మాత్రం మెయిన్ అపోజిషన్. ఇటువంటి పరిస్థితుల్లోనూ తాను చాలా నిగ్రహంతో, హుందాగా, స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో, ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంలో టీవీకే విజయ్ కి 11 మంది ఎమ్మెల్యేలు తక్కువై తమిళనాట రాజకీయ అనిశ్చితి ప్రస్తుతం నెలకొంది. ఈ స్థితిలో తనకు అవకాశం ఉన్నప్పటికీ రాజకీయంగా సొమ్ము చేసుకునే అనైతిక ఎత్తులపై స్టాలిన్ ఆసక్తి చూపడం లేదు.కూటమి ధర్మాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ స్టాలిన్ ను సంప్రదించకుండానే విజయ్ కి మద్దతు ప్రకటించింది. వామపక్షాలు, ఇతర రెండు పార్టీలతో స్టాలిన్ సమావేశమై టీవీకేకు మద్దతు అంశంలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పడం ద్వారానూ తన పెద్ద మనసును చాటుకున్నారు. అత్యధిక స్థానాలు సాధించిన పార్టీయే పాలన చేయాలనే సూక్ష్మాన్ని, తమిళ ప్రజల తీర్పు సారాన్ని మనసా వాచా కర్మణా గౌరవిస్తూ అందుకు అనుగుణంగానే ఆయన ప్రతి దశలోనూ మెదులుతున్నారు. పైగా ఇప్పటి దాకా చేసిన ముఖ్యమంత్రి అనుభవం, వాస్తవ ఖజానా పరిస్థితి ప్రకారం విజయ్ కి చక్కని సలహాలు ఇస్తున్నారు. నెలకు తాను ఇచ్చినట్లు మహిళలకు రూ. వెయ్యి ఇవ్వాలనీ, విజయ్ ఇచ్చిన రూ. 2,500 హామీ ఇప్పటికిప్పుడు తనకు సాధ్యం కాకపోవచ్చనే సానుకూల దృక్పథంతో సూచనలు ఇస్తున్నారు. అంటే, దొడ్డి దారిన ప్రభుత్వాన్ని వశపర్చుకునే దురాశ, దురాలోచన, అధికార దాహం తనలో ఏమాత్రం లేదని ఈ విధంగానూ స్టాలిన్ సంకేతం ఇచ్చారు. తమ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగానే, ప్రజా తీర్పుతోనే తిరిగి అధికారంలోకి రావాలే కానీ, ఇతరత్రా మార్గాల్లో కాదని వర్తమాన రాజకీయాలకు గొప్ప సందేశం ఇస్తోన్న స్టాలిన్ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

ఫైలింగ్:
ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
హైదరాబాద్
9440850384



## జూదంపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడి

**- ఇద్దరు అరెస్ట్.. నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం**
**- అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు**
**- మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**

పాపన్నపేట మండలం అన్నారం గ్రామ శివారులోని ప్రకృతి వనం వెనుక పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకుని నగదు, సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్టైన వారిలో దర్శనం రాజు (32), దర్శనం వినోద్‌కుమార్ (29)లు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8,500 నగదు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో నిరంతరం దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## దుకాణాల సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**- అర్హులైన వారికి కేటాయించాలి**
**- ఎమ్మెల్యే పల్లా**

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

చేర్యాల వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన 20 షాపుల దుకాణాల సముదాయాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితమే దుకాణాల సముదాయ నిర్మాణం పూర్తయినప్పటికీ కొన్ని అవరోధాల వల్ల ఆలస్యమైన ఇప్పుడు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. రాజకీయ ఒత్తిడిలకు లోను కాకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వడ్ల కొనుగోళ్ల విషయంలో రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని బస్తాలు అందడం లేదని కొనుగోలు సరిగా జరగడం లేదని అధికారులను అడగగా బస్తాలు అందిస్తామని కొనుగోళ్లు వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. నర్మెట, తరిగొప్పుల ప్రాంతాలలో పంట విపరీతంగా పండిందని మార్క్ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని దీంతో రైతులు ఖర్చు పెట్టుకుని దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. బస్తాలు, కూలీల కొరత తదితర సమస్యలకు సంబంధించి కలెక్టర్, మార్క్ఫెడ్ ఎండితో మాట్లాడినట్లు తెలిపారు. ప్రస్తుతం 15 లారీలు సిద్ధంగా ఉన్నాయని త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని బస్తాలు సైతం అందుతాయిని అవసరమైతే తాను ఇక్కడే ఉండి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగమూర్తి, కౌన్సిలర్లు నిమ్మ సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపుపై ఒప్పందం



**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 7:**

బీడీ మ్యానుఫ్యాక్చర్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుచిత్ర ప్రాంతంలోని సుప్రభాత్ హోటల్‌లో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్రభాయ్ ఉపాధ్యాయ, జనరల్ సెక్రటరీ ధర్మేంద్ర గాంధీ, దేశాయి బీడీ ప్రొడక్షన్ మేనేజర్ లక్ష్మీకాంత్ బాయ్ అధ్యక్షత వహించారు.సమావేశంలో బీడీ కార్మికుల మూల వేతనాలు, నెలసరి ఉద్యోగుల జీతాలు, బీడీ ప్యాకర్స్ వేతనాల పెంపుపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.హెచ్ఎంఎస్ హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర అధ్యక్షులు ఈదారి మల్లేశం మాట్లాడుతూ, ప్రస్తుతం 1000 బీడీలకు కార్మికులకు అందుతున్న వేతనానికి అదనంగా రూ.6 మూల వేతనం పెంచినట్లు తెలిపారు. అలాగే నెలసరి ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న వేతనానికి అదనంగా రూ.2200, బీడీ ప్యాకర్స్‌కు అదనంగా రూ.4500 వేతన పెంపు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించినట్లు వెల్లడించారు. ఈ కొత్త వేతన ఒప్పందం 2026 మే 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కాముని గోపాల స్వామి, రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు మంచే నర్సింహులు, బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధిరాములు, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 07**

పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధన కోసం ఈ నెల 8వ తేదీన చౌదరిగూడెం (లక్ష్మీదేవిపల్లి) రైతు వేదిక వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సభను కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ వాదులు, రైతులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గతంలో ప్రధానమంత్రి పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అత్యవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేదంటే



ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రకటనను ఎస్. శ్రీనివాస్ మిట్టపల్లి (ఎక్స్ ఎంపీటీసీ), వరికోలు శ్రీనివాస్ (జిల్లా బీసీ సంఘాల నాయకులు) విడుదల చేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుల పరిశీలన ఎంపీడీవో శ్రీనివాస్

**దౌల్తాబాద్, మే 7 (సిద్దిపేట టైమ్స్):**

202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన శుక్రవారం నిర్వహించనున్నట్లు రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాయపోల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన ఒరిజినల్ ధ్రువపత్రాలతో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వ్యవసాయేతర పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, వ్యవసాయ పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం, ట్రాన్స్‌పోర్ట్ స్కీమ్‌కు డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదారు పాస్‌బుక్, సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

- **వినియోగదారుల సహకారంతో దశలవారీగా సమస్యల నివారణ**
- **మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు**

**దౌల్తాబాద్, మే 07 (సిద్దిపేట టైమ్స్):**

విద్యుత్ వినియోగదారుల సహకారంతో దశలవారీగా ఎలాంటి సమస్యలైనా మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి నిరంతరం కృషి చేస్తున్నామని రాయపోల్ విద్యుత్ శాఖ ఏఈఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా "అన్నదాత-విద్యుత్ ప్రదాత" అంశంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులు, ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సోలార్ పరికరాలను అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజల సహకారంతో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రంలో ప్రతిరోజూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు అవసరమైన గ్రామాల్లో అధికారులు పరిశీలించి సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.లో వోల్టేజ్ సమస్యల నివారణకు రైతులు డీడీలు చెల్లిస్తే వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వ్యవసాయ బోరుబావులు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి శాఖకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామ రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ధ్యేయం; ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు:

- **అధికారులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఘాటు ఆదేశాలు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**

మెదక్ నియోజకవర్గ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులను రోహిత్ రావు ఆదేశించారు.ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రధాన ఆదేశాలు:**

**వెంటనే కొనుగోలు:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి, వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి.

**రవాణా సౌకర్యం:** ధాన్యం తరలింపులో లారీల కొరత లేకుండా చూడాలని, ట్రాన్స్‌పోర్టేషన్ వేగవంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సౌకర్యాల కల్పన:** కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదు.

**కఠిన చర్యలు:** కొనుగోలు ప్రక్రియలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే లేదా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రైతు పక్షపాతిగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు కోరారు.**

# మతసామరస్యంతో బక్రీద్ నిర్వహించాలి

- **ఖురేషి కులస్తులు, హిందూ సంఘాలతో సమావేశం**
- **పశువుల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్**
- **మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**




మెదక్ జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, మతసామరస్యాన్ని కాపాడేలా నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఖురేషి కులస్తులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, హిందూ వాహిని, శ్రీరామ్ సేన, హిందూ యువవాహిని సభ్యులతో వేర్వేరుగా అవగాహన సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సరైన అధికారిక అనుమతులు, పత్రాలు ఉన్న పశువులను మాత్రమే సంహరించాలని ఖురేషి కులస్తులకు సూచించారు. ఆవులను ఎట్టి పరిస్థితుల్లోనూ సంహరించవద్దని స్పష్టం చేశారు. పశువుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మాంసం నిల్వ చేసే ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలని, పక్షులు, కుక్కలు, కోతుల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తులపై దాడులకు పాల్పడడం నేరమని హెచ్చరించారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామని చెప్పారు. పశువుల అక్రమ రవాణా శిక్షార్హమైన నేరమని, మూగ జీవాలపై క్రూరత్వానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పశువుల రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ యాక్ట్, కౌ స్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గోరక్షణ పేరుతో దాడులు, వాహనాల ధ్వంసం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా వాటిని షేర్ చేయవద్దని ప్రజలకు సూచించారు. పశువుల అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు జర్జ్, సందీప్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, మత పెద్దలు, పాల్గొన్నారు.





# ఆకాశం మేఘావృతం ఆందోళనలో అన్నదాత





**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 7**

ఆరుగాలం కష్టించి శ్రమించి పండించిన పంట కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వరి ధాన్యాన్ని ఆరబోసి తూకానికి సిద్ధంగా ఉంచిన సమయంలో ఒకవైపు అకాల వర్షాల భయం మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉండటంతో రైతన్నలలో ఆందోళన నెలకొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు నత్తనడకన కొనసాగుతుండటంతో ఎక్కడ అకాల వర్షాలు కురిసి తాము నష్టపోతామన్న భయం రైతన్నలలో నెలకొంది. ఒకవైపు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిస్తున్న అధికారుల అలసత్వంతో క్షేత్రస్థాయిలో కొనుగోలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సిబ్బందిని రైస్ మిల్లర్లను ఆదేశిస్తున్న అనుకున్న స్థాయిలో కొనుగోలు వేగవంతం జరగడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడవకుండా సరిపడ టార్పాలిన్లను అన్నదాతలకు సప్లై చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. అలాగే హమాలీల సంఖ్యను లారీల సంఖ్యను పెంచి కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంట నీటిపాలవ్వకుండా చూసే బాధ్యత అధికారులేదేనని రైతులు పేర్కొంటున్నారు.

# పెద్దరాజు పెద్దమ్మ దేవాలయంలో హోమం, అన్నదానం కార్యక్రమాలు ఘనంగా








- **భక్తి శ్రద్ధల మధ్య కొనసాగుతున్న నూతన ఆలయ ఉత్సవాలు**


**దౌల్తాబాద్, మే 7 (సిద్దిపేట టైమ్స్):**

మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ దేవాలయం ప్రాంగణంలో శ్రీ పెద్దరాజు పెద్దమ్మ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గోమాత పూజతో కార్యక్రమం ప్రారంభమై, అనంతరం హోమగుండంలో మంత్రోచ్చారణల మధ్య హోమం నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో దంపతులు కూర్చొని పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దరాజు పెద్దమ్మ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని వేద పండితులు హోమం ద్వారా ప్రార్థనలు చేశారు.పెద్దరాజు పెద్దమ్మ ఉత్సవాలు గ్రామ దేవత పూజల్లో ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమం ముగిసే వరకు అన్నదానం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజూ భక్తులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా ప్రసాదంగా అందిస్తున్నట్లు వెల్లడించారు.ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు శోభాయమానంగా మారగా, భక్తుల రద్దీతో గ్రామం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. పెద్దరాజు పెద్దమ్మ ఆశీస్సులతో గ్రామం సుఖశాంతులతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థనలు చేస్తున్నారు.సాయంత్రం లింగరాజుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని పూరేగింపు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించబడింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# పాడి కౌశిక్ రెడ్డి నీ భరతం పడతాం

*** బండి సంజయ్ పై పాడి కౌశిక్ వ్యాఖ్యలకు భగ్గుమన్న బీజేపీ శ్రేణులు**
*** బండి సంజయ్ కి పాడి బహిరంగా క్షమాపణలు చెప్పాలి**
*** అరుణ్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకుడు**

**సిద్దిపేట టైమ్స్ ములుగు/వర్గల్ మే 7**

పాడి కౌశిక్ రెడ్డి నీకు భరత పూజ చేస్తాం అని బీజేపీ రాష్ట్ర నాయకుడు అరుణ్ రెడ్డి హెచ్చరించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వర్గల్ మండలం గౌరారంలో వర్గల్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు మఠం మహిపాల్, నియోజకవర్గ నాయకుడు సురేష్ శ్రేణులతో కలిసి అరుణ్ రెడ్డి ఆందోళన చేపట్టారు. పాడి కౌశిక్ రెడ్డి నీకు కరీంనగర్ లో జరిగింది కేవలం శాంపిల్ మాత్రమేనని రాష్ట్రంలో ఎక్కడున్నా నీ భరతం పడతాం అంటూ నేతలు హెచ్చరించారు. కుటుంబాన్ని అడ్డు పెట్టుకుని,ఆత్మహత్య చేసుకుంటానని వేడుకుంటే ఎమ్మెల్యే గా గెలిచిన నీకు మా నాయకుడిపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సూసైడ్ స్టార్ నీకు ఏదైనా చేయాలని ఉంటే నీ నియోజకవర్గం హుజురాబాద్ అభివృద్ధి కోసం మా కేంద్ర మంత్రిని కలవు కానీ ఇలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోం అంటూ నేతలు అన్నారు. కావున తక్షణమే మా నాయకుడు బండి సంజయ్ పై చేసిన వ్యాఖలను ఉపసంహరించుకుని బహిరంగంగా బండి సంజయ్ కి క్షమాపణలు చెప్పాలని సూచించారు. వారివెంట సీనియర్ నాయకులు మహేష్,ప్రశాంత్,మహేందర్,సుశాంత్,నిఖిల్,సుదర్శన్,మహేందర్ తో పాటు తదితరులున్నారు.



## పశువైద్య శిబిరానికి రైతులు హాజరు కావాలి

**దౌల్తాబాద్, మే 7 (సిద్దిపేట టైమ్స్):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 8న దౌల్తాబాద్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి డా. పరుశురాం తెలిపారు. శుక్రవారం జరిగే ఈ కార్యక్రమంలో పశువులలో గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్స, ఆరోగ్య పరీక్షలు, నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సబ్సిడీపై పశుగ్రాస విత్తనాల పంపిణీతో పాటు వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పాడి రైతులు, జీవాల పెంపకందారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## దళితులను అడ్డుకున్న వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్**

**దౌల్తాబాద్, మే 7 (సిద్దిపేట టైమ్స్):**

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో దుర్గమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా దళితులను దేవాలయంలోకి రాకుండా అడ్డుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న ఈ సమయంలో కూడా దళితులను కులం పేరుతో అవమానించడం దురదృష్టకరమన్నారు. ఆధునిక సమాజంలో కుల, మత భేదాలు లేవని చెప్పుకుంటున్నప్పటికీ అనంతసాగర్‌లో జరిగిన ఘటన సమాజానికి చెడు సంకేతాలు ఇస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గమ్మ ఉత్సవాల నిర్వహణకు దళితులు కూడా విరాళాలు అందించినప్పటికీ, వారి బోనాలను దేవాలయంలోకి తీసుకెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ ఘటనలో అనంతసాగర్ ఉపసర్పంచ్ కనకయ్యతో పాటు బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో బాధిత దళిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## పద్మశాలి కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్‌గా గూడూరి శ్రీనివాస్ నియామకం

**-మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నేత కోన రాజశేఖర్**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర 7**

మక్కల తో పాటు జొన్నలు కూడా కొనాలని ప్రభుత్వం నిర్ణయించిందని మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన రాజశేఖర్ అన్నారు. ఇప్పటికే యాసంగి సీజన్ లో 278 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సుమారు 5.50 లక్షల మెట్రిక్ట్ టన్నుల మొక్క జొన్నలు సేకరించిందన్నారు. రైతులకు నష్టం కలగకుండా కనీసం మద్దతు ధర తో కొనుగోలు చేస్తుందన్నారు. ఇదే తరహాలో జొన్నలు కూడా కొనుగోలు చేయాలని సబ్ కమిటీ నిర్ణయించిందన్నారు. జొన్న పంటను 3.68 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేశారని కోన రాజశేఖర్ అన్నారు.




## అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

**- బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 07**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా,అసమర్థంగా ఉందని బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు విమర్శించారు.గురువారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయిన కొనుగోళ్లు ఎందుకు వేగం వంతం చేయడం లేదని ప్రశ్నించారు.అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిలు పేరుకపోతున్న ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పేద విద్యార్థులకు ప్రభుత్వం విద్యను దూరం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.



## అర్హు లైన జర్నలిస్టులందరకీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి..

**- GO 252 ను సవరించాలి**
**- జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్.. జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన**
**- సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు.**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే, 2026**

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన G.O 252 ను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హైమవతి కి వినతి పత్రం సమర్పించారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం సందర్భంగా ఈ మేరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, TUWJ (IJU ) జిల్లా అధ్యక్షులు కె. రంగాచార్య, కమిటీ సభ్యుడు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి అరుణ్ కుమార్, కమిటీ సభ్యుడు,యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి, కమిటీ సభ్యులు, సిద్దిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఐత శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు ముంజ గిరి, సతీష్, వంశీధర్,కమిటీ సభ్యులు, మహిపాల్ రెడ్డి, పంగ రాజులు కలిసి వినతి పత్రం అందజేశారు.. G.O 252 లో పొందపరిచిన కొన్ని నిబంధనల వల్ల కొన్ని పెద్ద పత్రికలు, మీడియం పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలస్ట్ లకు చిన్నపత్రికల్లోని కొందరికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. పెద్ద పట్టణాల్లో పనిచేస్తున్న వారికి ఒకే కార్డు వచ్చే పరిస్థితి ఉందని దానివల్ల సీనియర్ జర్నలిస్టులకు నష్టంకలుగుతున్నదని తెలిపారు.. అన్ని పత్రికలకు ప్రతి మండలానికి 150 కి పైగా సర్క్యూలేషన్ ఉండాలనే నిబంధన వల్ల మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యే అవకాశం లేకుండా పోతున్నదని తెలిపారు.PRGI సర్టిఫికెట్ తో పాటు CA సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని సమాచార శాఖ అధికారులు అడుగుతున్నారని ఈ నిబంధన వల్ల పెద్ద పత్రికలకు కూడా అక్రిడీటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా అప్లై చేసుకున్నవారు తమ పేరుతో రాసిఉన్న 60 ఆర్టికల్స్ అందజేయాలని.. పత్రికాయాజమాన్యం నుండి తమ పత్రికకు ఆర్టికల్స్ రాస్తున్నట్టుగా లేఖ తీసుకురావాలని కూడా సమాచార శాఖ అధికారులు అడుగుతున్నారని దానివల్ల ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.. ఏ సంస్థ కూడా లేఖలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. పత్రికలకు కొన్ని మండలాల్లో ఎక్కువ.. కొన్ని మండలాల్లో తక్కువ సరక్యులేషన్ ఉండే పరిస్థితి ఉంటుందని దానివల్ల మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు రాకుండా పోతుందని అన్నారు..ఇలా కొన్ని నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అర్హులైన.. ఫీల్డ్ లో నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగేవిధంగా G. O ను సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. రాష్ట్ర సమాచార కమీషనర్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గారు చొరవ తీసుకొని GO ను కొంత సరళతరం చేసి జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నారు.. సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల అభ్యర్థనను రాష్ట్ర సమాచార కమిషర్ దృష్టికి తీసుకు వెళ్తామని, ఈమేరకు రాష్ట్ర కమిషనర్ కు లేఖ రాయాలని DPRO రవికుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు..



## సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా పూజల గోపికృష్ణ నియామకం..

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 07**

సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా సిద్దిపేటకు చెందిన యువనేత పూజల గోపికృష్ణ ని నియమించడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో గురువారం అందజేశారు. చిన్న వయస్సులోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని విద్యార్థి దశ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పూజల గోపికృష్ణ, ఎన్ఎస్‌యూఐలో అడుగుపెట్టి కళాశాల అధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ మరియు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర స్థాయి పదవులు చేపట్టారు. విద్యార్థులు, యువత సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తూ ఢిల్లీలో లాఠీ దెబ్బలు తిన్నా, కేసులకు భయపడకుండా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. రైతులు, యువత, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే గోపికృష్ణ గారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన నాయకుడని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా కి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, మాజీ mla మైనం పల్లి హనుమంతన్నకి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి కి నియోజకవర్గ ఇంచార్జ్ గౌ పూజల హరికృష్ణ కి, అలాగే సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళ కాంగ్రెస్, ఎస్సీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఆత్మ కమిటీ సభ్యులు 27 మంది పులగుర్ల రజిత, గణపురం సంతోషి, ఉమాదేవి, అఖిల, గూడెపు దేవలక్ష్మి, ఆ బాకీ సంగీత, బత్తుల స్రవంతి, ముతకాని పోచవ్వ, అదే రెడ్డి బాలయ్య, ఐరేని అంజిరెడ్డి, బొజ్జ రాజకుమార్, ఆడపు లక్ష్మీనారాయణ, మహమ్మద్ అజ్మత్ అలీ, రాకేష్ యాదవ్, సీత బాలు, బందెల కనకయ్య, మద్దూరి ఎల్లయ్య, ఎర్ర శ్రవణ్, నరాల బాబు, ఎర్రోళ్ల బాబు, బండి శివకుమార్, రాచకొండ కనకయ్య, అనురాజు నాగరాజు, ఉడుత ప్రశాంత్, గూడెంపు శ్రీనివాస్, శివరాత్రి తిరుపతి, పి వెంకటేష్,ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనార్టీ నాయకులు కలిమోద్దీన్, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్, అశోక్, అమర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.







## న్యూట్రిషన్ కిట్లను పంపిన చేసిన ఆవుల రాజిరెడ్డి

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 7**

* గురువారం నాడు వెల్దుర్తి మండలం బాలాజీ గార్డెన్స్‌లో మండలానికి చెందిన 170 మంది గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను రాజన్న ఫౌండేషన్ చైర్మన్, నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. అనంతరం మన్నే వారి జలాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం ఎల శేఖర్ బాబు

**సిద్దిపేట టైమ్స్ బెజ్జంకి**

కౌశిక్ రెడ్డి కారుపై జరిగిన దాడి, కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడులను మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలా శేఖర్ బాబు తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో సిద్ధాంతాలతో ఎదుర్కోలేక బీజేపీ నాయకులు గుండాయిజం, బెదిరింపుల రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రోత్సాహంతోనే కరీంనగర్‌లో బీజేపీ కార్యకర్తలు ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తూ హింసాత్మక రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు.ప్రజల సమస్యలపై చర్చించాల్సిన నాయకులు, అభివృద్ధి గురించి మాట్లాడాల్సిన పార్టీ నాయకులు దాడులు, అరాచకాలు, భయాందోళనలు సృష్టించడం చాలా దురదృష్టకరమని అన్నారు. బీజేపీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోతుండటంతోనే ఇలాంటి చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమే కానీ దాడులు చేసి భయపెట్టాలని చూడటం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ శాంతి భద్రతలను కాపాడాల్సింది పోయి తన అనుచరులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం బాధ్యతారాహిత్యమని ఎలా శేఖర్ బాబు అన్నారు. కరీంనగర్‌ను రాజకీయ ఉద్రిక్తతల కేంద్రంగా మార్చే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## ఇందిరమ్మ ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి

**-రెవెన్యూ శాఖ మంత్రికి ఎమ్మెల్యే జిఎంఆర్ వినతి**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఎల్ 3 జాబితాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురువారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) విన్నవించారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవిన్యూ అధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్ 3 జాబితాలో ఉన్న సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని మంత్రిని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపురం, మూసాపేట్, కౌకుంట్ల మండలాలలో మండల కాంప్లెక్స్ లను కూడా మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.